RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్హ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 146 పేజీలు: 08 మంగళవారం11నవంబర్2025

## టీటీడీలో ఇద్దరు ఉద్యోగులపై వేటు

ప్రజా గొంతుక డెస్క్ తిరుమలలో మరోసారి మహాపచారం జరిగింది. పవిత్రమైన శ్రీవారి పాదాల చెంత మెట్ల మార్గంలో కొందరు మాంసాహారం తిన్నారు.మెట్ల మార్గంలో మాంసాహారం తిన్న ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను టీటీడీ విధుల నుంచి తొలగించింది. తిరుమల క్షేత్రంలో తప్పిదాలు, సంప్రదాయ ఉల్లంఘనను ఉపేక్షించేది లేదని బోర్డు స్పష్టం చేసింది.



## 960 బాధిత కుటుంబాలకు సహాయం

ప్రజా గొంతుక డెస్క్ తిరుపతి జిల్లాలో రాయలచెరువు కట్ట తెగిన ఘటనలో నష్టపోయిన వారికి పరిహారం ప్రకటించింది. రాయలచెరువు కట్ట తెగిపోయి నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు రూ.3.23 కోట్లు మంజూరు చేసింది.నిధులను 960 బాధిత కుటుంబాలకు అందజేస్తారు. ఒక్కో కుటుంబానికి రూ.3 వేలు చొప్పున పంపిణీ చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అలాగే బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని స్పష్టం చేసింది



## అద్దెదారులు ఎన్నటికీ ఆ ఆస్తికి యజమాని కాలేరు

ప్రజా గొంతుక డెస్క్ దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఒక చారిత్రక తీర్పును వెలువరించింది.అద్దె ఇంట్లో ఐదేళ్లు ఉన్నా లేక యాభై ఏళ్లు ఉన్నా, ఏ అద్దెదారుడు ఆ ఇంటిపై యాజమాన్య హక్కును ఎన్నటికీ క్లెయిమ్ చేయలేరని కోర్టు స్పష్టం చేసింది. జ్యోతి శర్మ వర్సెస్ విష్ణు గోయల్ కేసులో సుప్రీంకోర్టు ఈ తీర్పు వెలువరించింది. దాంతో ఓనర్ల యాజమాన్య హక్కులను సుప్రీంకోర్టు రక్షించినట్లు అయింది. ప్రతికూల స్వాధీనం ద్వారా ఆ ఆస్తిపై యాజమాన్యాన్ని క్లెయిమ్ చేసే ఛాన్స్ లేదని కోర్టు స్పష్టం చేసింది.



## 7 గంటల నుంచే పోలింగ్




ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన ఈ సీటుకు నవంబర్ 11 మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.గత ఎన్నికల్లో కంటే ఒక గంట ఎక్కువ సమయం కేటాయించారు. 4 లక్షలకు పైగా ఓటర్లు 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఎన్నికల కమిషన్ అధికారులు, పోలీస్ శాఖలు కలిసి మూడు స్థాయిల భద్రత, డ్రోన్లు, వెబ్కాస్టింగ్తో సహా పూర్తి ఏర్పాట్లు చేశారు



## వీధి కుక్కల కట్టడి...

## డాగ్ ఫ్రీ సిటీ' మిషన్ ప్రారంభం

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరాన్ని డాగ్ ఫ్రీ సిటీగా చేసేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాచరణ ఆరంభించింది. జీహెచ్ఎంసీ అధికారులు నగరంలోని ఆసుపత్రుల వద్ద వీధి కుక్కలను పట్టుకొని వాటికి స్టెరిలైజేషన్ శస్త్రచికిత్సలు చేసి షెల్టర్లకు తరలించడం ప్రారంభించారు.అయితే నగరాన్ని పూర్తిగా డాగ్ రహితం చేయడం సవాళ్లతో కూడుకుంది.ఒకవైపు వీధి కుక్కలను జన సమ్మర్థ ప్రాంతాల నుంచి తరలిస్తోంది.మరో వైపు జీహెచ్ఎంసీలో పెంపుడు కుక్కల యజమానులకు మై జీహెచ్ఎంసీ మొబైల్ యాప్ ద్వారా వారి కుక్కలను నమోదు చేయమని సూచించింది.వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ , టీకాలు వేయడానికి ప్రణాళికలు చేపడుతోంది.

## కొత్త 'జిన్నా' లు ఉద్భవించకూడదు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో 'వందేమాతరం' పాడటం తప్పనిసరి చేస్తున్నట్లు యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ ప్రకటించారు. దేశంలోని మరో కొత్త జిన్నా ఉద్భవించకూడదంటే భారత్ పై ప్రేమ పెరగాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలు, విద్యా సంస్థలలో వందేమాతరం పాడటం తప్పనిసరిగా చేస్తామని యూపీ ముఖ్యమంత్రి వెల్లడించారు



## ఢిల్లీలో భారీ పేలుడు..

## 9 మంది దుర్మరణం.

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ ఒక్కసారిగా భారీ పేలుడుతో ఉలిక్కిపడింది.సోమవారం సాయంత్రం 6.45 గంటల సమయంలో, చారిత్రక ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో నిలిపి ఉంచిన ఒక కారులో పేలుడు సంభవించింది. బ్లాస్ట్ తీవ్రతకు ఆ చుట్టుపక్కల నిలిపి ఉంచిన ఐదు కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి, మంటలు చుట్టుపక్కలకూ వ్యాపించాయి.తాజా అప్‌డేట్‌ల ప్రకారం.. 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. పేలుడు ధాటికి తీవ్రంగా గాయపడిన పలువురిని హుటాహుటిన ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం11నవంబర్2025



## పద్మశాలి ముద్దుబిడ్డను వరించిన
# గ్రేటర్ ఎక్సెలెన్సీ అవార్డు

అశోక్ వేముల.కి ఆత్మీయ సన్మానం చేసిన పద్మశాలి సంఘం నాయకులు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం సోమవారం హైదరాబాద్ లో కంట్రీ క్లబ్ వేదికగా ఎందరో సినీ ప్రముఖులు ప్రొడ్యూసర్స్ దర్శకులు గాయకులు నటీనటుల సమక్షంలో కళా రంగంలో సేవలు అందించినందుకు గాను ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వేముల అశోక్ కి ఈ అవార్డుని ప్రధానం చేయడం పద్మశాలీల అందరికీ గర్వ కారణం అని ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కళా రంగంలో అశోక్ కృషిని అభినందిస్తూ లక్ష్మీనగర్ లో ఘనంగా ఆత్మీయ సన్మానం చేయడం చేసినారు. అలాగే ఈ కళా రంగంలో ఇంకెన్నో పాత్రలు పోషిస్తూ అద్భుతమైన అభినయాన్ని ప్రదర్శిస్తూ ఇలాంటి అవార్డులు , రివార్డులు వరించాలని కోరుకుంటూనాం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం నాయకులు జంజీరాల నారాయణ,అడిచర్ల రాజేశం, డీఎస్పీ బోస్, పరిష శ్రీనివాస్ , మామిడాల సత్యనారాయణ, దేవులపల్లి రామస్వామి,రాందాస్, బొద్దున బాపూజీ, చిప్ప రామస్వామి తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ కనక%శీ% మొగులయ్య,డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో తిరుమలాపూర్ గ్రామంలో రైతులు పండించిన ధాన్యం అమ్ముకోవడానికి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని అన్నారు.ప్రభుత్వం క్వింటాలుకు 2,389(ఏ) గ్రేడు 2,369(బి) గ్రేడుతో పాటు సన్న వడ్లకు 500 బోనస్ ప్రభుత్వం రైతులకు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు పెంట మీది వెంకటయ్య,సీఈఓ బక్క రెడ్డి,నూనె శివయ్య,డైరెక్టర్ కొండయ్య,రామచంద్రయ్య, నర్సింలు,స్థానిక ముఖ్య నాయకులు, రైతులు,పాల్గొన్నారు.



## ఏవో రాజేశ్వర్.కి 42% రిజర్వేషన్స్ కై బిసి సాధన
# సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ సోమవారం.బీసీలకు 42% విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలలో రిజర్వేషన్ బిల్లుల రాజ్యాంగ 9వ షెడ్యూల్ లో చేర్చు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని ఏవో రాజేశ్వర్ కి బీసీ సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినారు అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఈ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని 42% రిజర్వేషన్లలో ఉప ( ఏబిసిడి) వర్గీకరణ చేయాలి అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి అలాగే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ నిధులను బిసి విద్యా, ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం తక్షణమే 40,000 కోట్లు కేటాయించి ఖర్చు చేయాలి హామీలను పూర్తిగా అమలు చేయాలి అని రిజర్వేషన్స్ సాధన సమితి,మరియు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏదునూరి రమేష్, మంచర్ల సదానందం,. లింగంపెల్లి ప్రేమ్ రావు, నందిపాటి రాజు, గొడిసెల సురేందర్, గొడిశాల అజయ్,అశోక్, రాజవీరు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల 7 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.3,90,500 చెక్కులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ( లక్కారం ) సోమవారం అందజేశారు. ఈ పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్,పాక చిరంజీవి,ఎస్.కె జానీ బాబు, వర్కాల కుమార్,మాదాన్ని గోపాల్,తూర్పునూరి రవి గౌడ్, పస్తం గంగారాములు పెద్దగొని రమేష్ గౌడ్,మలిగ మల్లేష్, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ వేతనాలువిడుదలచేయాలి
## ఎన్‌హెచ్‌ఎమ్ ఉద్యోగుల ఆవేదన

– సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసనప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి: ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎమ్) ఉద్యోగులు తమ పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.హనుమకొండ జిల్లా పల్లె దవాఖానలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్‌రావు, ఏఎన్ఎం రాజిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఉద్యోగులు మాట్లాడుతూ మేము ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్నాం. అయితే మా వేతనాలు 2 నెలలుగా తరబడి నిలిచిపోయాయి. కుటుంబాలు నష్టపోతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి అని వారు అన్నారు.అలాగే సమాన పనికి సమాన వేతనం అనే నినాదం కేవలం మాటల్లోనే కాకుండా, ప్రాక్టికల్‌గా అమలు కావాలని వారు కోరారు.వేతన వ్యత్యాసాలు తొలగించి, అన్ని కేటగిరీల సిబ్బందికి సమాన గౌరవం, భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగుల సమస్యలను పలు మార్లు లిఖిత పూర్వకంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాకపోవడం విచారకరమని వారు తెలిపారు.తమ డిమాండ్లు తక్షణం పరిష్కరించకపోతే, తదుపరి దశలో పెద్దఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## అండర్19 జూనియర్ నేషనల్ వాలీబాల్ కు అర్హత
# సాధించిన అక్షయ్ కుమార్..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు అండర్ 19 జూనియర్ నేషనల్ వాలీబాల్ కు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సంగసాని అక్షయ్ కుమార్ అర్హత సాధించాడు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి ఉత్తర్వులు అందాయి. ఈనెల 11నుండి15 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగుచున్న నేషనల్ వైడ్ అండర్ 19 వాలీబాల్ టోర్నమెంట్స్ అండ్ సెలక్షన్స్ లో పాల్గొనడానికి అర్హత సాధించాడు. 2023లో జరిగిన సబ్ జూనియర్స్ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కూడా తెలంగాణ టీం తరపున ఆడడం జరిగింది. వరుసగా (సబ్ జూనియర్స్ కు, జూనియర్స్ కు)రెండవసారి అర్హత సాధించడంపై కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.అక్షయ్ కుమార్ 1వ తరగతి నుండి 10 తరగతి వరకు లూర్థుమాత హై స్కూల్ నందు చదివి 9.%ఞూ%తో ఉత్తీర్ణత సాధించి,ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 458/470 . తల్లాడ మండల స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించి, ఇంటర్ ద్వితీయ సంవత్సర%శీ% శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ఖమ్మం నందు విద్యను అభ్యసిస్తున్నాడు. చిన్ననాటి నుంచి వాలీబాల్ మీద మక్కువ పెంచుకొనుట చూచిన తండ్రి శ్రీనివాస్, చదువుతోపాటు, స్పోర్ట్స్ లో ప్రావీణ్యత సాధించే దిశగా కుమారుణ్ణి ప్రోత్సహించాడు. వాలీబాల్ లో ప్రవీణత సాధించి, ఈ మేరకు అర్హత సాధించాడు. చిన్న వయసులోనే, నేషనల్ స్థాయికి అర్హత సాధించిన అక్షయ్ కుమార్ ని శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపల్ గారు అభినందించారు. తల్లాడ మండల వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు ధరావత్ కృష్ణ, %+ు=%, రోబో, శ్రీకాంత్, సైదులు తదితరులు అక్షయ్ కుమార్ ని అభినందించడం జరిగినది..



# తల్లాడ పోలీస్ స్టేషన్లో బిజెపి నేతలు ఫిర్యాదు!

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఖమ్మం కార్పొరేషన్ 55%ఙ% 56 డివిజన్ వ్యక్తిగత గ్రూప్ కు సంబంధించినే వ్యక్తి మన ప్రియతమ నాయకుడు కేంద్ర హోమ్ సహాయక శాఖ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ అన్నగారు అనే ఫోటో పెట్టి స్టేటస్ పెట్టాడు అందుకు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు తల్లాడ బిజెపి అధ్యక్షులు చల్లా నాగులు అధ్యక్షతన తల్లాడ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాంతి నిలయం అయినటువంటి ఖమ్మం నగరంలో మునుపెన్నడు లేనివిధంగా ప్రస్తుత రాజకీయ నడుస్తున్నాయని భారతీయ జనతా పార్టీ మరియు దాని అనుబంధ సంఘాలు గాని హిందూ సంఘాలు గాని ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన వీటి వెనకాల ఒక వర్గం కు సంబంధించినటువంటి వ్యక్తుల ప్రమేయం ఉంటుంది దేశ హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ గారి చనిపోయిన విధంగా పోస్ట్ పెట్టడం దేనికి నిదర్శనం ఇలాంటి పోస్టల్ పెట్టిన ఖమ్మం 56వ డివిజన్ కు చెందినో వ్యక్తిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో, తల్లాడ మండల అధ్యక్షులు చల్లనాగులు జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి రాయల రమేష్ కిసాన్ మోర్చా మండల మాజీ అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు మరియు మండల పరిధిలో ఉన్నటువంటి జిల్లా రాష్ట్ర నాయకులు పదాధికారులు పాల్గొన్నారు,



# ఎంపి ఆరోగ్యం బాగుండాలి..

శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి తొందరగా కోలుకోవాలని రుద్రాభిషేకం.దిశా కమిటీ అడ్వైజర్ నెంబర్,మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చౌహన్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అనారోగ్యంతో గుండెకు సంబంధిత శస్త్ర చికిత్స హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో సోమవారం చరడం జరిగింది.వారు ఆరోగ్యంతో తొందరగా కోలుకోవాలని కుల్కచర్ల మండల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ దిశా కమిటీ అడ్వైజర్ నెంబర్ మరియు గణపురం వెంకటయ్య గౌడ్ టెలికం అడ్వైజర్ బోర్డు మెంబర్, శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తొందరగా కోలుకోవాలని రుద్రాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి,ఆలయ ఈవో బాల నర్సయ్య,బీఎండబ్ల్యూ కుల్కచర్ల మండలం రిసోర్స్ పర్సన్ రాంచంద్రయ్య,బిజెపి మండల కార్యదర్శి చీపిరి రాములు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నప్రసాదకార్యక్రమంప్రారంభించిన వాణి విప్లవ్ కుమార్ దంపతులు





చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప స్వామి నిత్య అన్నప్రసాద కార్యక్రమము చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ దంపతులచే ప్రారంభించడం జరిగింది. అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నప్రసాద కార్యక్రమము చేయడం వారి పూర్వ జన్మ సుకృతమని వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష హనుమాన్ దీక్ష మాలదారులు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులుతోర్పునూరి నర్సింహ గౌడ్ సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్ కళ్ళెం నాగరాజు గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ స్వాములు మార్గం శేఖర్ యాదవ్ అందొజు సన్నిధ్ చారి పోల్దాస్ రాజు దాసరి మురళిస్వామి బందరపు శివగౌడ్ చెరుకు చైతన్య మరియు ఆలయం కమిటి మెంబెర్స్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంపీఓగా బాధ్యతలు స్వీకరించిన సైదా అర్జుమన్ భాను

**వలిగొండ నవంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి** వలిగొండ మండల కార్యాలయంలో సోమవారంనూతన ఎంపీగా బాధ్యతలు స్వీకరించిన సైదా అర్జుమాను భాను ను కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి తో సూపరిండెంట్పంచాయతీ కార్యదర్శులు అధికారులు సన్మానం చేశారు ఈ సందర్భంగా సైదా అర్జుమాను భాను మాట్లాడుతూ మండల ఎంపీడీవో జలంధర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు సహకారంతో గ్రామాల అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీసం నరేందర్ పబ్బు నవనీత షేక్ హుస్సేన్ చంద్రమౌళి సురేష్ కవిత అండాలు జ్యోతిలక్ష్మి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.




## గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలను పరిష్కరించండి

**చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్)** గొర్రెల మేకలు పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ ఆధ్వర్యంలో చౌటుప్పల పసుల దావఖానముందు గొర్రెల మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీవాలకు గత రెండున్నర సంవత్సరాల నుండి నట్టల నివారణ మందులు ఇవ్వకపోవడంతో జీవాలు అభివృద్ధి చెందక పెంపకం దారులు అనేక ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయిస్తూ మందులను కొనుగోలు చేస్తూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం తక్షణమే గొర్రెల జీవాలకు నటల మందు వ్యాక్సినేషన్ అందించాలని మందల వద్దనే వైద్యం చేయాలని కోరుతూ బస్సులో దావఖానముందు నిరసన తెలియజేస్తూ మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ సంగం జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం చౌటుప్పల మండల అధ్యక్షులు భీమనగొని బాలరాజు నాయకులు గజ్జి పాండు గడగోటి జంగయ్య బాలం పవన్ బెడద ప్రకాష్ బొంత వెంకటేశం పర్ని శ్రీను రెడ్డి అరిగే మల్లయ్య తదితరులుపాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి తీగల అనిత రెడ్డి

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దమ్మ తండా లో రెస్ట్ సెల్ అధ్యక్షుడు నరసింహ నాయక్, నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా.. మాజీ జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనిత రెడ్డి పాల్గొని రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య తోపాటు పెద్దమ్మ తండా మాజీ సర్పంచ్ విట్టల్ నాయక్ చిన్న తుప్పర గ్రామ మాజీ సర్పంచ్ పోలేపల్లి శ్రీనివాస్, చిన్న తుప్పర గ్రామ శాఖ అధ్యక్షులు ఆదిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి చంద్రయ్య, సతీష్ చందర్ మరియు తదితర నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## రైతులంటే చిన్నచూపే నా.!

**దేశానికి వెన్నెముక రైతన్నతో భిక్షాటన చసె పరిస్థితి చాలా బాధాకరం. రైతుల భూములు అప్పన్నంగా కాజెస్తె ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా,డీజీపీకి ఫిర్యాదు చేస్తాం రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం. ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంతారం రైతులు పాండు, రాజు,భూ బాధితులు కలిసి వినూత్న నిరసన తెలిపారు.తహసీల్దార్ కార్యాలయం ముందు,కుల్కచర్ల ప్రధాన కూడలిలో బిక్షాటన చేస్తూ పోలీసు స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్ళారు.అక్రమంగా తమ భూములు కాజేసిన రియల్ ఎస్టేట్ బ్రోకర్ల చెర నుండి తమను కాపాడాలని,మా భూములు మాకు ఇప్పించాలంటూ వేడుకుంటూ బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. మా భూములు మాకు రిజిస్ట్రేషన్ చేయకపోతే చావే శరణ్యమంటున్న రైతన్నలు ఆవేదన వ్యక్తంచేశారు.తమ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేశారు.మార్టిగేజ్ పేరుతో 2024 నవంబర్ లో రైతుల నుండి భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న బ్రోకర్లు,మార్టిగేజ్ చేసిన డబ్బులు ఇవ్వమంటే మొహం చాటేసారని రైతులు తెలిపారు.ఈ క్రమంలో తాము చేసింది మార్టిగేజ్ కాదని, తమను మాయ మాటలతో మోసం చేసిన చెల్లని చెక్కులు ఇచ్చి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు ఆలస్యంగా తెలుసుకున్నామని రైతులు వాపోయారు.రంగారెడ్డి జిల్లాకు చెందిన నిఖిల్ రెడ్డి,రామ్ నాయక్,మనోజ్ అనే వ్యక్తులు మార్టిగేజ్ చేసుకొని డబ్బులు ఇస్తామని మోసం చేసి దేవి రెడ్డి, రత్నమ్మ పేరిట సేల్ డీడ్ చేశారని కుల్కచర్ల తహశీల్దార్ కు,పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసిన ఆరు నెలలకు అసలు నిందితులను కాకుండా మధ్యవర్తులను పోలీసులు రిమాండ్ చేశారంటూ రైతుల ఆరోపణ చేశారని,తమ పై రాజకీయ ఒత్తిడి ఉందని పోలీసులు చేతులెత్తేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.అసలు నిందితులను పట్టుకొని తమ భూమి తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని కోరుతున్నారు. రైతుల నిరసనకు పరిగి పరిగి పరిరక్షణ సమితి నాయకులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్, హరికృష్ణ,గడుసు మైపాల్,దండు శివ తదితరులు రైతులకు మద్దత్తు తెలిపారు.



## త్రివేణి లో ప్రముఖ రచయిత అందెశ్రీకి నివాళులు

**ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం** ఈరోజు తెల్లవారుజామున మరణించిన ప్రముఖ రచయిత అందేశ్రీకి త్రివేణి యాజమాన్యం మరియు విద్యార్థులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ అందెశ్రీ అసలు పేరు అంద ఎల్లయ్య. ఆయన 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించారు. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 'మాయమైపోతున్నడమ్మా' గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. ఆయనకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి పురస్కారం అందించింది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ ఆశు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2006లో గంగ సినిమాకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ వరించింది. 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు. 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరధీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లభించింది. అందెశ్రీ లోకానాయక్ పురస్కారాన్ని అందుకున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సిజే పై దాడికి నిరసనగా నవంబర్ 17న ఛలో ఢిల్లీ.



**కులవివక్షతను ఎదుర్కోవడానికే దళిత ఆత్మగౌరవ పోరాటం.(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోలు గ్రామంలో మాట్లాడుతూ... విశ్వాసాలు, ధర్మాల పేరుతో చట్టాలను రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకుండా దాడులు చేస్తామంటే సహించేది లేదు.-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ. సీజే పై దాడి చేసి దళితుల ఆత్మగౌరవాన్నే కాకుండా న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, గౌరవాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని దీనికి వివక్షతనే ప్రధాన కారణమని ఆ వివక్షతను ఎదుర్కోవడానికే నవంబర్ 17న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఈ ఢిల్లీకి యువతరం సిద్ధమై ఆత్మగౌరవ పోరాటంలో భాగం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు.మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ... భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఈ దేశ వ్యవస్థలన్ని ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని అన్నారు. ఈ దేశ చట్టపరమైన వ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారని మండిపడ్డారు. గవాయి గారు దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని , కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారు.దేశానికి అత్యున్నతమైన న్యాయ వ్యవస్థ అధిపతిగా ఉన్నా కూడా ఇంత కులవివక్షత పాటించడం అత్యంత అమానుషం అని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని..? ఇలాంటి పరిస్థితుల్లో రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చట్టప్రకారం పని చేయాలని అన్నారు.దాడులకు పాల్పడ్డ వారు దాడులను సమర్థించుకుంటుంటే ,మళ్ళీ దాడులు చేస్తామని మాట్లాడుతున్న చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గుర్తుచేశారు.విశ్వాసాల పేరుతో దాడులకు పాల్పడితే శిక్షలు వేయకపోవడం చట్టవిరుద్ధం అని విశ్వాసాల పేరుతో, ధర్మాల పేరుతో దళితుల మీద దాడికి పాల్పడితే కేసులు పెట్టరా ? శిక్షలు వేయారా? అరెస్టులు చేయరా ? ఇదేమి న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివక్షతను గట్టిగా ఎదుర్కోవడానికి ఈ నెల 17న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఛలో డిల్లీకి పిలుపునిస్తున్నామని, రాజ్యాంగ రక్షణ కోసం ,దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే దేశానికే ఓ సంకేతనిద్దాం మన అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడుకోవడం కోసం నవంబర్ 17న ఛలో డిల్లీకి దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బక్కని అశోక్ మాదిగ, అనిల్ మాదిగ, జోగు నాగభూషణం మాదిగ, కల్లేపల్లి బాలరాజు మాదిగ, సుమన్ మాదిగ, సిద్ధులు మాదిగ, వరుణ్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ, సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను ఆపండి పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

**(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:)** ప్రజావాణికి 29 ఫిర్యాదులు.. రెవెన్యూ శాఖ -13, ఇతర శాఖలు 16, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 ఫిర్యాదులు అందాయి.ప్రజలు తమ సమస్యలను కలెక్టర్కు వినిపిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ:-ప్రజావాణి కార్యక్రమంలో అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని,పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 13,ఇతర శాఖలకు 16, మొత్తం 29 దరఖాస్తులు అందాయని తెలిపారు.అనంతరం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్,సంక్షేమ హాస్టళ్లు,గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా అవగాహన కల్పించాలి,పత్తి,వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.తరువాత కలెక్టర్ బాల్యవివాహాలను ఆపండి పోస్టర్ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల అధికారులు, మండల తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 11 నవంబర్ 2025

# కొనుగోలు కేంద్రాల్లో నియమన నిబంధన మేరకే కొనుగోలు చేయాలి



ఐకెపి కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులతో స్థానిక తాసిల్దారు... కరుణాకర్ రెడ్డి ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కేంద్రాలలో నియమ నిబంధనలు నాణ్యత ప్రమాణాల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి సత్సంబంధాల తో కేంద్రాలను నడపాలని స్థానిక తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి ఐకెపి మహిళల కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో అన్నారు సోమవారం ఐకెపి కార్యాలయంలో జరిగిన ముందస్తు ప్రణాళిక సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఐకెపి కొనుగోలు కేంద్రాల వారు సెంటర్ నిర్వహణలో భాగంగా బస్తాలను నేరుగా రైతులకు ఇవ్వకుండా ఏఈఓ తో తేమ శాతం పరిశీలించిన తర్వాత అంచనా బ్యాగులు నిర్ధారించిన తర్వాత మాత్రమే ఆ రైతుకు తూకాలు వేసి హమాలీలకు అందజేయాలని తెలియజేశారు అలా కాకుండా ముందస్తుగా రైతులకు బస్తాలను జారీ చేయడం ద్వారా కొంతమంది రైతులు తేమ రాకుండా గన్ని బ్యాగులు నింపుకుంటారని తద్వారా కాటాలు ఇబ్బంది పడవలసి వస్తుందని అన్నారు ఏ ఈ ఓ కూడా వారి గ్రామాలలో నిత్యం అందుబాటులో ఉండి రైతులకు తేమశాతం సరిగా చూసి కొనుగోలు కేంద్రాల వద్దకు పంపే విధంగా చేయాలన్నారు ఏ ఒక్క రైతుకు కూడా ధాన్యం నాణ్యత ప్రమాణాలలో లేకుండా టోకెన్ జారీ చేయవద్దని విశ్లేషణ పత్రాలు జారీ చేయవద్దని ఆదేశించారు. అలాగే పుస్తక నిర్వాహకులు టాబ్ ఎంట్రీ ఆపరేటర్లు ఏ రోజు పూర్తి చేయాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు తట్టుకునేందుకు సెంటర్ వద్దనే పట్టాలు అందుబాటులో ఉంచాలని రైతులకు ఇబ్బంది కాకుండా తగిన మంచినీరు ఏర్పాట్లు చూడాలని కేంద్రం వద్దనే టెంటు లేదా నీడ వచ్చే షెడ్డు మాదిరి నిర్మాణం చేయాలని సూచించారు ప్రతిరోజు అందరూ నిర్వాహకులు సెంటర్లోనే ఉండి ఈ సీజన్లో అయిపోయేంతవరకు క్రమశిక్షణతో పనిచేసి విజయం సాధించాలని కోరినారు ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి తాజుద్దీన్ మాట్లాడుతూ ఉంటారు అని ప్రతి ఏ ఈవో కి కూడా రెండు నుంచి మూడు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని ఒక క్రమ పద్ధతి ప్రకారం ముందస్తు ప్రణాళిక ప్రకారం రైతులకు తేమశాతాన్ని పరిశీలించి టోకెన్లు జారీ చేస్తారని ఏఈవోల ద్వారా సూచించారు టోకెన్ల ఆధారంగా మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఏఈఓ సర్టిఫికెట్ ఇవ్వని ఏ ఒక్క రైతు దాన్ని కూడా కొనుగోలు చేయవద్దని సూచించారు అలాగే ఏఈఓ లకు కూడా తగు సూచనలు పాటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏపిఎం రవికుమార్ మాట్లాడుతూ జిల్లా అధికారులు మండల అధికారులు కలెక్టర్ గారు ఇచ్చిన ఆదేశాలు పాటించి ఈ సీజన్లో కోరుతా నేను సేకరణ సజావుగా సాకేత్ దుకు అందరు క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు గన్ని బ్యాగుల విషయంలో వచ్చిన అన్ని బ్యాగులను మరుసటిరోజే చెక్ చేసుకుని పాడైపోయిన బ్యాగులను వెంటనే సివిల్ సప్లై కార్పొరేషన్ వారికి అందజేసిన పొందాలని తెలియజేశారు సెంటర్లో మెడికల్ కిట్ మరియు మంచినీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరినారు. అలాగే జిల్లా అధికారులతో నిత్యం సమన్వయం చేసుకుంటూ మండల అధికారులు కూడా కేంద్రాలకు విజిట్ చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు అలాగే జిల్లా అధికారులు కేంద్రాలను పరిశీలించే సమయంలో సెంటర్ నిర్వాహకులు అందుబాటులో ఉండి వివరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు రెవెన్యూ అధికారులు మండల సీసీలు వివోఏలు కేంద్రాల ఇన్చార్జి లు పాల్గొన్నారు

## విలేకరుల పిల్లల విద్యకు రాయితీ ఇవ్వాలని రంగారెడ్డి

# జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ను కోరిన ఈ. పద్మారావు కాపు



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:)రంగారెడ్డి జిల్లా కొంగరికలాన్‌లో ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన అన్వేషణ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఈ.పద్మారావు కాపు విలేకరుల పిల్లల స్కూల్ ఫీజులో రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.విలేకరులు సమాజానికి అద్దం పట్టే వృత్తిలో నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారని,చాలామంది ఆర్థిక ఇబ్బందులతో పిల్లల విద్యాభ్యాసం భరించడంలో ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు.ప్రభుత్వం మరియు విద్యాశాఖ తరఫున జర్నలిస్టుల కుటుంబాలకు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు.కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఈ.పద్మారావు మాట్లాడుతూ:-విద్య ప్రతి కుటుంబానికి ప్రాథమిక హక్కు.జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తారు.అలాంటి విలేకరుల పిల్లల విద్యకు చిన్న సహాయం అయినా పెద్ద ప్రోత్సాహమే అని పేర్కొన్నారు.

# ప్రజా కళలను కాపాడుకుందాం




ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి.(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): ప్రజానాట్యమండలి మర్రిగూడ మండల మూడవ మహాసభ గడ్డం రాంబాబు అధ్యక్షతన జరిగింది ముందుగా కవి రచయిత అయిన అందెశ్రీ గారికి నివాళు లర్పించి మహాసభ నిర్వహించారు ఈ మహాసభ కి ముఖ్య అతిథులుగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ సప్తర్ అస్మి అంజన్న వారసులుగా ప్రజా కళల్ని పరిరక్షించాలని గ్రామైన ప్రాంతాల్లో ప్రజా కళలని కళాకారులని ఆదరించాలని ప్రజా సంస్కృతి పరిరక్షించాలని ఆయన అన్నారు నేడు సోషల్ మీడియాలో వస్తున్న విష సంస్కృతికి ప్రభావితమై యువతి యువకులు చెడు దారుణ పయనిస్తున్నారని వాళ్ళని చైతన్యవంతం చేయడానికి ప్రజానాట్యమండలి ఆట ఈ పాటై ముందుకు నడుస్తా ఉందని ప్రజానాట్యమండలి కాలా కాల కోసం కాదు కల ప్రజల కోసం అనే నినా నినాదంతో నాటి స్వాతంత్ర ఉద్యమం నుండి వీర తెలంగాణ సాయుధ పోరాటం వరకు పాటని తుటగా మలిచి ప్రజల చైతన్యానికి నడుం బిగించిందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం మతోన్మాద విశ్వసంస్కృతిని ఎక్కించాలని వివిధ రూపాల్లో ప్రమాదకరంగా ముందుకు వస్తుందని దానికి ఎదురుకోవడానికి ప్రజా కళాకారులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు రైతాంగ గిట్టుబాటు ధర కై కార్మికుల కనీస వేతనాలపై మహిళలు పై జరుగుతున్న దాడులు హత్యలు అత్యాచారాలపై పాటల ద్వారా ఆటల ద్వారా పల్లె సుద్దుల ద్వారా ప్రజలని మేల్కొల్పుతుంది ప్రజానాట్యమండలని తెలిపారు ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు డిసెంబరు 6, 7 తేదీలలో మాడుగులపల్లి మండల కేంద్రంలో సంస్కృతి ఉత్సవాలు ప్రజానాట్యమండలి మహాసభలు ప్రజా కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో గడ్డం రాంబాబు ఏర్పుల ఎల్లయ్య, ఏరుకొండ రాఘవేంద్ర, ఏ .కవిత ,వడ్డీ లోకేష్, వడ్డే హరికృష్ణ ,నక్క ప్రమీల ,బరిగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం చేయండి నిరసన వ్యక్తం చేస్తున్న ఆయా కూరం పద్మ

ప్రజా గొంతుక నవంబర్ 10 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గత ఐదు సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రం లో తనతో ఆయాగా పని చేయించుకుని అకారణంగా తనను తొలగించినారు అని అంగన్వాడి కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆయా కూరం పద్మ. వివరాలకు వెళితే ములకలపల్లి మండలం మాదారం అంగన్వాడి కేంద్రం ఎదుట కురం పద్మ నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఇట్టి విషయమై కూరం పద్మ మాట్లాడుతూ.గత ఐదు సంవత్సరాలుగా మాదారం అంగన్వాడి కేంద్రం నందు ఆయాగా రెండు వేల రూపాయలు జీతంతో పనిచేస్తున్నానని వారి నాయనమ్మ కురం ముత్తమ్మ మరణాంతరణం ఆమె స్థానంలో ఈ యొక్క ఆయా ఉద్యోగమును అంగన్వాడి టీచర్ బోడెబట్ల భూషమ్మ నాకుఇవ్వటం జరిగిందని.మునుముందు నీకు రెగ్యులర్ చేస్తాను అని చెప్పినారు.6000 వరకు జీతం వస్తుందని చెప్పినారు.అలాగే నాతో పదో తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని అనగా నేను ఓపెన్ గా పదో తరగతి చదివి ఉత్తీర్ణత సాధించాను.2021 సంవత్సరం నుండి నేను పనిచేస్తున్నానని ఇంట్లో పరిస్థితులు రీత్యా నేను కొన్ని రోజులు అంగన్వాడి కి రాలేకపోయానని వివరించడం జరిగింది.అట్టి విషయాన్ని అంగన్వాడీ టీచర్ బోడెబట్ల భూషమ్మకు తెలియజేశాను నాకు తెలియకుండా కొత్తగా అంగన్వాడి ఆయాగా వేరే వారిని నియమించుకోవడం జరిగిందని కూరం పద్మ అంగన్వాడి సెంటర్ నందు తమకు న్యాయం చేయండి అని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఇట్టి విషయమై అంగన్వాడి టీచర్ బోడబట్ల భూషమ్మ ను వివరణ కోరగా నేను ఎవరికీ ప్రభుత్వం చే ఉద్యోగం ఇప్పిస్తాను అని అనలేదు అలాగే నా సొంతంగా నేను 2000 రూపాయలు ఇవ్వటం జరిగిందని,ఎటువంటి సమాచారం లేకుండా గత మూడు నెలలుగా కూరం పద్మ అంగన్వాడికి రావడం లేదని పిల్లలకు ఇబ్బంది అవుతున్న కారణం చేతనే వేరే వారిని నియమించుకోవడం జరిగిందని ఆమె అన్నారు.



# అందెశ్రీ జీవితం తెలంగాణ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం

గండీడ్ నవంబర్ 10 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో అందే శ్రీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులుఅందెశ్రీ వరంగల్ జిల్లా జనగాం వద్ద రేబర్తి గ్రామంలో జన్మించారు. ఇతని అసలు పేరు అందే ఎల్లయ్య తల్లిదండ్రులు లేని తన బాల్యం పశువుల కోట్టంలో మొదలైంది. బుక్కెడు బువ్వ కోసం పశువుల కాపరిగా కూలీగా పనిచేశారు దీనితో ఆయన విద్యకు దూరమయ్యారు. కానీ ప్రకృతిని గురువుగా తీసుకొని పక్షుల కిలకిల రావాలు పైర గాలులు, మట్టి వాసనలు, పొలాల సోయగాలు, ఆయన మనసుకు స్ఫూర్తిగా మారాయి. చిన్నప్పటి నుంచి ఆయన హృదయం ప్రజల కష్టాల పైన స్పందించేది. సాధారణ జీవన నేపథ్యం కలిగిన అందెశ్రీ కవిత్వం తెలంగాణ ఆత్మను ప్రతిబింబించింది. ప్రజల కష్టాలు రైతుల బాధలు మహిళల వేదనలు కార్మికుల పోరాటాలు ఇవన్నీ అతని కవితలో సజీవంగా కనిపించేవి. తెలంగాణ ఉద్యమంలో ఇతని పాటలు ఉద్యమానికి ఊపిరిగా మారాయి.జయ జయహే తెలంగాణ గీతం రాష్ట్ర గీతం గా మారి కోట్లాది తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది. కాకతీయ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ ను పొందారు. 2015 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాశరథి సాహితి పురస్కారంతో గౌరవించింది. ఈరోజు 2025 నవంబర్ 10 తారీకు రోజు తుది శ్వాస విడిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# వక్తృత్వ రాష్ట్రస్థాయికి ఎంపికైన అమరవాయి స్కూల్ విద్యార్థి

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామ జెడ్పిహె చ్ఎస్ స్కూల్ టీ-శాట్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఉపా ధ్యాయుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిం చిన జిల్లా స్థాయి పోటీల్లో వక్తృత్వ విభాగం లో ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కే.కేశవర్ధన్, పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమర వాయి ను జిల్లా విద్యాశాఖ అధి కారి విజయలక్ష్మి గారు జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రం అంద జేశారు. హైదరాబాద్ లో ఈ షార్ట్( లైవ్ ) లో 12 మరి యు 13 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటా రు.ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నరేష్, అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియమ్మ, ఉపాద్యాయులు విష్ణు, అక్షితుడు, అనితా, ధనుంజయ, సుమ లత,ఋషి రాజు, రవి, సరిత, ఆనంద్, అరుణ, వీరన్న మరియు తల్లి దండ్రులు రామాంజనేయులు మొదలగు వారు అభినందించారు.



## ప్రముఖ రచయిత అందెశ్రీకి ఘనంగా నివాళులు

# అర్పించిన టియు జేఏసీ నాయకులు

హైదరాబాద్ నవంబర్ 10 ప్రజా గొంతుక డెస్క్ ప్రముఖ రచయిత అందేశ్రీకి టీయుజేఏసీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ప్రఫుల్ రాంరెడ్డి తో సహా పలువురు ఉద్యమకారులు సోమవారం అందెశ్రీ అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు తెలంగాణ ఉద్యమంలో అందే శ్రీ కీలక పాత్ర పోషించార ని మాయమైపోతున్నాడమ్మా గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారని వారు అన్నారు అందే శ్రీ రాసిన జయజయహే తెలంగాణ ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గీతంగా గుర్తించిన విషయం తెలిసింది అలాంటి కవి తెలంగాణ ప్రజలకు దూరం కావడం తీరని లోటని వారన్నారు ఈ అంతిమయాత్రలో ఉద్యమకారులు టి యు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్ మోహన్ బైరాగి ఏ యాదగిరిధనలక్ష్మి సుజ్జి సుచరిత సునీత లలిత తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బడిలో అక్షరాలు దిద్దని అక్షర శిల్పి అందెశ్రీకి జోహార్లు






**ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవిప్రసాద్** ప్రజావాగ్గేకారుడు రచయిత, ప్రకృతి కవి పాటల కళాకారుడు అందెశ్రీ కి గోవిందపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ అందెశ్రీ బాల్యం అనాథగా పేదరికంతో జీవించాడు పశువులు కాపరిగా,జీతగాడిగా, సుతారి మేస్త్రి తన జీవన ప్రయాణాన్ని కొనసాగించాడు తన చుట్టూ జరుగుతున్న విషయాలను నిశ్చితంగా గమనిస్తూ ఉండేవాడు తన బాల్యంలో గద్దర్ పాటలు ప్రభాయతం చేశాయని చెబుతాడు అట్లా మొదలైన ప్రయాణం తర్వాత కాలంలో అందనంత ఎత్తుకు ఎదిగిపోయాడు జానపద పల్లె పాటలు తో మొదలై సామాజిక పాటలు ఉద్యమ పాటలు కవిగా రచయితగా అద్భుతంగా రాణించాడు ప్రపంచంలో ఉన్న నదులన్నీ తిరిగి ప్రకృతిలో మార్పుల్ని అధ్యయనం అనేక కవిత సంపుటాలను తీసుకొచ్చినవాడు సమాజంలో వస్తున్న మార్పులపై పాటలతో ప్రజల్ని మేల్కొల్పి చైతన్య పరిచినాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన రాసిన పాటలు ఉద్యమానికి ఎంతో తోడ్పడ్డాయి రాష్ట్ర ఏర్పాటుకు దారితీసాయినేడు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అధికారకంగా గుర్తించింది తెలంగాణ ఉన్నంతవరకు ఆ పాట ఉంటుందిపల్లె నీకు వందనాలమ్మ నన్ను కన్నా తల్లి,ఆట నేర్పి పాట నేర్పి బతుకు పాట చూపినందుకు,,,మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైన లేదు మానవత్వం ఉన్నవాడు నోటికో కోటికో ఒక్కడే ఒక్కడు ఏడనున్నాడో కానీ కంటికి కానరాడు జయ జయహే తెలంగాణ చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి జై బోలో తెలంగాణ జన గర్జన జడివాన, కొమ్మ చెక్కితే అమ్మ రా, అనేక పాటలు కవితలతో సమాజాన్ని చైతన్య పరిచిన వాడు అనేక బిరుదులు బడిలో కాలేజీలో చదువుకపోయినా ప్రజాయూనివర్సిటీలో చదివినవాడు అందుకే ఆయనకుడాక్టరేట్ పట్టాలు అందించాయి తనకున్న శక్తిని మేధస్సుని సమాజానికి ఉపయోగించాడు మరిన్ని ఉన్నత శిఖరాలకు పోవాల్సిన వ్యక్తి ఆకస్మికంగా మరణించడం అందర్నీ దుక్క సాగరంలో ముంచింది ఆయన మరణం తెలుగు రాష్ట్రాలకే కాకుండా సాహితీ లోకానికి దేశానికి నష్టం ఆయన మరణం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ జోహార్లు చెప్పుతూ కుటుంబానికి సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తున్నాం కార్యక్రమంలో కోట కాటయ్య ఇరుగు బాబు, ముత్తారపు వెంకట్ గడ్డి పర్తి వెంకటేష్ తమ్మరపు లక్ష్మణ్ దేవ స్వామి వెంకటేశ్వర్లు దావీదు నాగేష్ చంద్రావు తదితరులు పాల్గొన్నారు

# యూడైస్ శిక్షణ కార్యక్రమం ధర్మసాగర్‌లో నిర్వహణ



**ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:**ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సోమవారం యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యుడైస్)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అధ్యక్షత వహించారు. ధర్మసాగర్ కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా వ్యవహరించగా, నవనీత్ కుమార్,రామకృష్ణ రిసోర్స్ పర్సన్స్‌గా శిక్షణ అందించారు.శిక్షణలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు అందరూ డాటా క్యాప్చర్ ఫార్మాట్లు ను సూచించిన విధంగా పూర్తి చేసి, రెండు రోజుల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమర్పించాలని సూచించారు.

# ఆలయ చైర్మన్ కు స్వాగతం పలికిన దేవాలయ సిబ్బంది



**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్** ఆదిశిలా క్షేత్రంలోశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వ్యవ స్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు గత జూన్ నెలలో అమెరికా వెళ్ళగా సోమవారం మాతృ దేశమైన ఇండియా రాగా ఆయనకు తాటికుంట మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి,వీరయ్య, అశోక్, శ్రీనివాసులు,ఆరిగిద్ద రాముడు,వీరారెడ్డి,దేవాలయ సిబ్బంది శీను,చక్రి,ఉరుకుందు,కృష్ణ అభిమానులు పూలమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలిసిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డిమిల్కూరి వాసుదేవ రెడ్డి



**ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు** జమ్మికుంట మండల పరిధిలోని రైస్ మిల్లర్లు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడీని వెంటనే అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. ఒక్కో సంచికి అదనంగా రెండు నుండి మూడు కిలోలు కాటా వేస్తూ, క్వింటాల్కు ఐదు నుండి 8 కిలోలను అదనంగా రైస్ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని, ఇదేమని రైతులు ప్రశ్నిస్తే మీ దిక్కున చోట చెప్పుకొండని, మీ ధాన్యం మాకొద్దని ఎగతాళి చేస్తున్నారని రైతులు వాపోతున్నారన్నారు. సెంటర్ నిర్వాహకులను సైతం ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్లపై జిల్లా విజిలెన్స్ శాఖ వెంటనే తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్లపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గన్నీ సంచులు తిరిగి ఇవ్వకుండా కోట్లలో సొమ్ము చేసుకుంటున్న రైస్ మిల్లర్లపై జిల్లా కలెక్టర్ స్పందించి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తార్పాలిన్లు, మంచినీరు, దారం, గన్ని సంచులు, రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. తేమశాతంతో నిమిత్తం లేకుండా వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. గత రబీ సీజన్ సన్నధాన్యం బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆరు నెలలు గడిచిన బోనస్ గురించి ఊసే లేదన్నారు.ఈ సీజన్ లో సన్న వడ్లు అమ్ముకుంటున్న రైతులకు బోనస్ రూపాయలు క్వింటాల్కు 500 నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి సమయంలో రైతులకు అందించాల్సిన ఏ సహకారాన్నీ ఆపకూడదనీ ఆలస్యం చేయకూడదన్నారు. అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్ల దోపిడీపై జిల్లా కలెక్టర్, మరియు అదనపు కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, సంపత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన సాహితీ శిఖరం



**అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు చిక్కిరి శ్రీకాంత్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ..ప్రముఖ కవి, సాహితీ వేత్త, తెలంగాణ కు రాష్ట్ర గీతాన్ని అందించిన అందేశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసిందని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలిపారు. ఆయన మరణం సాహితి లోకానికి తీరని లోటన్నారు. మాయమైపోతున్నాడమ్మా మనీషన్నవాడు అనే పాట తో పాటు జయహెూ తెలంగాణ పాటతో పాటు ఎన్నో ఉద్యమ గీతాలు రచించిన ప్రజాకవి అందేశ్రీ మరణం యావత్ తెలంగాణ కు తీరని లోటని అన్నారు. వారి ఆత్మ కు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

# 8 గంటల పని విధానాన్ని రద్దు చేసే విధానాలను తక్షణమే మానుకోవాలి




**కార్మిక వర్గ పోరాటాలను బలోపేతం చేయాలిసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ డిమాండ్ప్రజా గొంతుక నవంబర్ 10 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లు అమలు చేసేందుకు శ్రమ పాలసీ తీసుకొస్తుందని దాన్ని వెంటనే వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సిఐటియు మండల మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు..కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యపు ధోరణిలను ఖండించాలని డిమాండ్ చేశారు.దేశంలో దోపిడి,అసమానతలు పెట్టుబడి వర్గాన్ని బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తుందని ఆరోపించారు.కార్మిక వర్గ లక్ష్యాలకు అనుగుణంగా దోపిడీ లేని సమాజాన్ని స్థాపించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమ పోరాటాలు నిర్వహించాలన్నారు.నాలుగు లేబర్ కోడ్లను తిప్పి కొట్టడంలో సిఐటియు అన్ని రంగాల కార్మికులను ఏకం చేసి నల్ల కార్మిక చట్టాలను ఇప్పి కొట్టడంలో సిఐటియు ముందు ఉందని తెలిపారు.దేశంలో వామపక్ష ప్రభుత్వం కేరళ తప్ప రాష్ట్రాలలో 10 విధానాన్ని అమలు చేయడానికి అనేక పాలకవర్గాలు అమలు చేయడానికి ప్రయత్నించాయని అన్నారు.కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను కేరళ రాష్ట్రంలో అమలు చేయబోమని ప్రభుత్వం లేబర్ కోడ్ లను తిప్పి కొట్టడంలో ముందుందని అన్నారు.కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ పాలసీని కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.శ్రమశక్తి నీతి లేబర్ పాలసీని మనస్ఫూర్తి పద్ధతిలో అమలు చేయాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగా న్ని పక్కన పెట్టడమేనని అన్నారు.భవిష్యత్తులో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమ పోరాటాలు బలోపేతం చెయ్యాలని అన్నారు.కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా సిఐటియు మాత్రమేనని కొనియాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులందరికీ కనీస వేతలు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు దుబ్బాక ధనలక్ష్మి,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,సిఐటి దమ్మపేట మండల కన్వీనర్ మురాహరి రఘు,బుగ్గ వెంకట నరసమ్మ,ఓరుగంటి శ్రీను,కేసరి జయ,చిక్కుల శ్రీను,వర్కా రుక్మాదారావు,నల్లి సుజాత,ఎస్కే మస్తాన్,ఉమా,ఇందిరా,వగ్గల ధారయ,కాంతి,తిరుపతమ్మ,సూరం పుల్లారావు, %శ్రీ%హలవత్ శివ,సైదమ్మ,ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన పంటలు

## కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నాం

**ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు** మధిర వ్యవసాయ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మార్కెట్ యార్డ్ పరిధిలో మూడు మండలాల్లో 40 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుటకు కావలసిన సామాగ్రి ప్యాడి క్లీనర్,పట్టాలు కాటాలు,మ్యాయచర్ (తేమశాతం) మెషిన్ లు పి ఎ సి ఎస్ సీఈఓ లకు డ్వాక్రా సంఘాలకు ఛైర్మన్ నరసింహారావు మరియు సెక్రటరీ చంద్రశేఖర్ అందజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## బీకే ఎన్క్లేవ్ నూతన కార్యవర్గ సభ్యులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాగొంతుక) : కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిదిలోని బీకే ఎన్క్లేవ్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఏ చిన్న సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గసభ్యులు కాలనీ వాసులందరికీ ఎల్లవేళాలో అందుబాటులో ఉంటూ సమస్యల పై స్పందిస్తూ ప్రతి ఒక్కరూ సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీకే ఎన్క్లేవ్ కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు, పద్మ, కార్యవర్గసభ్యులు ధనుంజయ్, మోహన్ రెడ్డి, వాహిని, ప్రభుసింగ్, సదానందం, లక్ష్మణ్, నాగేశ్వరావు, రాయల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## స్పార్శా జువెల్స్'ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధురనగర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్పార్శా జువెల్స్'ను సోమవారం రెవెన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిలు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన వ్యాపార రంగంలో అడుగుపెట్టిన దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి, వ్యాపారం అందరి మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న వాణిజ్య అవకాశాలతో పాటు యువ పారిశ్రామికవేత్తలు కొత్త రంగాల్లో ముందుకు వస్తుండటం శుభపరిణామం అని పేర్కొన్నారు. స్పార్శా జువెల్స్ వంటి ఆధునిక ఆభరణాల షోరూమ్‌లు మహిళల ఆకర్షణకు, ఉపాధి అవకాశాల పెంపుకూ దోహదపడతాయి" అన్నారు. యజమానులు నాణ్యత, విశ్వసనీయత, వినియోగదారుల సంతృప్తిని ప్రాధాన్యంగా తీసుకొని వ్యాపారం నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వివిధ పార్టీలో నుంచి బిజెపి లో చేరికలు

మహేశ్వరం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో చేరికలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ ఎంపీపీ కుండే వెంకటేశ్ ఆధ్వర్యంలో.. వివిధ పార్టీల నుంచి బిజెపి పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ... పెద్దపులి నాగారం గ్రామంలో మారుతున్న రాజకీయాల పట్ల ఎంతో అనుభవం ఉన్నప్పటికీ చాలామందిని దూరం పెట్టడం జరుగుతుందని పార్టీలలో తగిన గుర్తింపు లేకే ప్రతి ఒక్కరూ నిరాశకి గురవుతున్నారని తగిన గుర్తింపు ఉండాలంటే నరేంద్ర మోడీ నాయకత్వంలో.. అది సాధ్యమని గమనించి ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీలో చేరుతున్నట్టుగా వెంకటేష్ తెలియజేశారు



## జిల్లా స్థాయి కోకో పోటీలలో శ్రీ వివేకవర్ధినివిద్యార్థులకుప్రథమస్థానం

ప్రజాగొంతుక /కేసముద్రం/ నవంబర్/ 10 ట్రస్మా మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచారు. జమాన్లపల్లిలోని విద్యా భారతి గురుకుల విద్యాలయంలో ఈనెల 8, 9 తేదీలలో నిర్వహించిన పోటీల్లో కోకో విభాగంలో పాల్గొన్న విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారు.ఈ విజయంపై పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ విద్యార్థులను, పిఈటిని అభినందిస్తూ, "వారి కృషి, క్రమశిక్షణ వల్లే ఈ విజయాన్ని సాధించగలిగారు" అని తెలిపారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై దీపిక విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, బాధ్యులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## తెలంగాణ ప్రజానీకాన్ని జాగృతం చేసిన గొప్ప కవి అందెశ్రీ



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) తన కలంతో తెలంగాణ ప్రజానీకాన్ని జాగృతం చేస్తూ ఉద్యమాన్ని ఉగ్రూతలూపించి, తెలంగాణ గొప్పతనాన్ని తన జయ జయహే తెలంగాణ గేయం ద్వారా భవిష్యత్ తరాలకు అందించి, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అంటూ ప్రస్తుత సమాజంలో మనిషి వైఖరిని తన పాట రూపంలో చెప్పిన ప్రజా కవి అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ సమాజానికి తీరని లోటని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో మేము ఒకవైపు పార్లమెంట్ లో కొట్లాడుతుంటే మరో వైపు క్షేత్ర స్థాయి లో తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని నింపి తెలంగాణ ప్రజలను ఒక్కతాటిపైకి తీసు కురావడంలో ఆయన కలం కీలక పాత్రపోషించిందన్నారు.తెలంగాణ యాసను తెలంగాణ భాషను వక్రీకరించి హేళన చేస్తున్న సందర్భంలో తెలంగాణ ప్రాంత గొప్ప తనాన్ని తెలంగాణ మట్టి పరిమళాలను తన రచనలతో సమాజానికి చాటి చెప్పిన గొప్ప కవి అందెశ్రీ అని అన్నారు.అందెశ్రీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ,అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.



## కవి అందె శ్రీకు నివాళులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని కొలనూరు రైల్వే గేట్ సమీపంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో కవి అందె శ్రీ కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ,, "ఆనాడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో జయ జయహే తెలంగాణ గీతం రచించి తెలంగాణ ప్రజల మనసులు గెలుచుకున్న మహానుభావుడు కవి అందె శ్రీ. గత ప్రభుత్వం ఆయన్ని గుర్తించకపోయినా, ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి, ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకున్నారు" అన్నారు. ఈరోజు తెల్లవారుజామున కవి అందె శ్రీ కన్నుమూసిన విషాద ఘటన దురదృష్టకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం కవి ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కందుల అశోక్ పటేల్, గాజుల శివశంకర్, సాతురి రాజేశం, కర్రే లక్ష్మారెడ్డి, కర్కా మోహన్ రెడ్డి, మేరె శంకరయ్య, శీలం మల్లారెడ్డి, కొంగరి శంకరయ్య, కర్రే ప్రభాకర్ రెడ్డి, సాధాకర్ రెడ్డి, గుండేటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించగలరు...



ధనరాజ్ కుమార్ ఏఈ, విద్యుత్ శాఖ, హాలియానల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:10 రేపు అనగా తేదీ:11/11/2025 మంగళవారం నాడు హాలియా టౌన్ నందు సెంట్రల్ లైటింగ్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున 33/11 కే వి హాలియా సబ్‌స్టేషన్ నందు 11 కే వి హాలీయా టౌన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఉదయం 9:30గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.

కావున గృహ , వాణిజ్య మరియు పరిశ్రమల వినియోగదారులు, విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు విద్యుత్ అంతరాయానికి సహకరించగలరని కోరుచున్నాను.



## అర్జీల పరిష్కారంసత్వరమే చేయాలి -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి. వనాజా తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఎం.డి.షజానా భేగం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ధర్మారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కె. మల్లయ్య సర్వే నెంబర్ 723 లోని ఎకరం 39 గుంటల భూమి భూ భారతి ఆన్ లైన్ నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మదన వెంకట రమణమ్మ తన భర్త మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, తనకు ఇప్పటివరకు వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని, వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన శంకరయ్య తన కుమారులు తనను పోషించడం లేదని , తనను ఆదుకోవాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో ధర్మారం కు రాస్తూ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డ్రై ఫ్రూట్స్ తో సంపూర్ణ ఆరోగ్యం

నిర్వహకులు జి, మల్సూర్ శ్రీ ఆంజనేయ డ్రైఫ్రూట్స్ మిల్లెట్స్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 10)సూర్యాపేట: విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్ల తో కూడిన డ్రైఫ్రూట్స్ మిల్లెట్స్ ఉపయోగించడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని శ్రీ ఆంజనేయ డ్రైఫ్రూట్స్ మిల్లెట్స్ నిర్వహకులు గుగులోతు మల్సూర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ ఎదురుగా శ్రీ ఆంజనేయ డ్రై ఫ్రూట్స్ మిల్లెట్స్ నూతన దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రోగ నిరోధక శక్తి పెంచుకోవడానికి, రక్తహీనత లేకుండా గుండెను మెరుగుపరిచేలా, బరువును నియంత్రించడానికి డ్రై ఫ్రూట్స్ మిల్లెట్స్ దోహదపడతాయని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ తొమ్మిది రకాల డ్రైఫ్రూట్స్ 999 రూపాయలకే లభిస్తాయని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో బాణోతు రవి తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 11 నవంబర్ 2025

# ఆయిల్ పామ్ సాగు విస్తరణకు సహకార సంఘాలు ముందుండాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి : జిల్లాలో ఆయిల్ పామ్ సాగును విస్తరించే దిశగా వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయిల్ పామ్ పంటపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో కనీసం 100 ఎకరాల్లో యాసంగి సీజన్‌లో ఆయిల్ పామ్ పంట సాగు జరగాలని సూచించారు. జిల్లాలో మొత్తం 2000 ఎకరాలకు పైగా పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణంలో ఉన్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగంగా జరుగుతున్నాయని, మరో 6%-%8 నెలల్లో పూర్తవుతాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు కోసం ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్‌పై సబ్సీడి, అలాగే మొదటి నాలుగు సంవత్సరాలు ప్రతి ఎకరానికి ప్రోత్సాహకాన్ని అందిస్తోందని చెప్పారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలుగా మొక్కజొన్న, మిర్చి, వేరుశనగ, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందవచ్చని, నాలుగో సంవత్సరం నుంచి ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం వచ్చే అవకాశముందని వివరించారు.ఆయిల్ పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్లపాటు రాబడి ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ రైతులకు ఎక్కువ లాభాలను అందిస్తుందని, రైతులు ఈ పంట వైపు ముందడుగు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి మాల, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు రికార్డు 80 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యంతో ముందుకు ప్రభుత్వం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం 2025 వానాకాలం పంట సీజన్‌లో రాష్ట్రం రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ కె. రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు ఈ సమీక్షలో పాల్గొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 1640 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదని, వాటిని తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు చెల్లింపులు చేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో సమయానుసారం నమోదు చేయాలని సూచించారు.ధాన్యం రవాణా, నిల్వకు అవసరమైన వాహనాలు, టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు వెంటనే ప్రతిస్పందించాలని తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అకాల వర్షాల కారణంగా 1.10 లక్షల ఎకరాల్లో పంటనష్టం సంభవించిందని తెలిపారు. కలెక్టర్లు పర్యవేక్షణలో కొనుగోలు క్రమబద్ధంగా సాగి, రైతులకు ఉపశమనం కలగాలని అన్నారు. తేమశాతం సమస్యపై కేంద్రం స్పందించాలని కోరారు.సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ, నవంబర్‌లో ధాన్యం కొనుగోలు అత్యధికంగా ఉండే అవకాశం ఉందని, అధికారులు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు, పెద్దపల్లి జిల్లాలో 3.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 394 కేంద్రాలు ఏర్పాటు చేశామని, రాబోయే 20 రోజుల్లో 1.2 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జడ్పీ సీఈవో నరేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# గౌడ జన హక్కుల పోరాట సమితి

## మోకుదెబ్బ జిల్లా నాయకుల నియామకం

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 10)సూర్యాపేట:గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ సూర్యాపేట జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాజిరెడ్డి గూడెం మండల కేంద్రానికి చెందిన బోయపల్లి రవీందర్ గౌడ్ ని జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గా ఆత్మకూర్ మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన గిలకత్తుల ప్రవీణ్ కుమార్ గౌడ్ ని రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ సోమవారం నియమించారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మోకుదెబ్బ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్ గౌడ్ నియామక పత్రాలను అందజేసి నూతనంగా ఎన్నికైన నాయకులను శాలువాలు, పూల మాలలతో ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు గిలకత్తుల శివకుమార్ గౌడ్గిలకత్తుల శివకుమార్ గౌడ్, జె, వెంకన్న గౌడ్ ఆర్, ప్రవీణ్ కుమార్ గౌడ్ టి, లక్ష్మీ నర్సయ్య గౌడ్ ఎం, మధుసూదన్ గౌడ్ ఎం, నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇ-వేస్ట్ వేలం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో వినియోగానికి అనర్హమైన ఇ-వేస్ట్ పరికరాలను వేలం ద్వారా విక్రయించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి (ఇన్‌ఛార్జి) శ్రీమతి జి.శారద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వేలం ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 405 మానిటర్లు, 285 సీపీయూలు, 218 కీబోర్డులు, 105 మౌసులు, 96 యూపీఎస్‌లు మరియు 6 ప్రింటర్లు వేలానికి ఉంచినట్లు వివరించారు. ఆసక్తి గల వ్యక్తులు లేదా సంస్థలు తమ దరఖాస్తులను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో నవంబర్ 12 లోగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తు విధానం, అర్హత ప్రమాణాలు మరియు వేలం వివరాల కోసం 9939262737 నంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా పాత పరికరాలను సక్రమంగా నిర్వర్తించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలో భాగస్వామ్యం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద కోరారు.



# గొర్రెల పెంపకదారులనుఆదుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 10)సూర్యాపేట: నల్లగొండ జిల్లా వేములపల్లి లో విష ఆహారం తిని మరణించిన పెన్ పహాడ్ మండలం అనంతారం, అన్నారం గ్రామాల గొర్రెల పెంపకం దారులను ఆదుకోవాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ ను ప్రజావాణి లో సోమవారం కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వం వెంటనే అన్ని విధాల ఆదుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు,వారికి న్యాయం జరిగేవరకు తెలంగాణ రాజ్యాధికార పార్టి అండగా ఉంటుందని అని తెలిపారు ఆయన వెంట టిఆర్పీ జిల్లా నాయకులు మీర్ అక్బర్, బొల్లె సైదులు, ఆవుల అంజయ్య యాదవ్,లింగాల సైదులు, చింత సైదులు,అబ్బురాములు, మహేష్,తదితరులు ఉన్నారు

# ధాన్యం కొనుగోలు సజావుగా

## కొనసాగుతోంది : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల వీరేశం వానాకాలం 2025 పంట సీజన్‌లో ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని 17 శాతం తేమ శాతం వచ్చే వరకు సరిగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువస్తే వెంటనే కొనుగోలు చేసి, రైస్ మిల్లులకు తరలిస్తున్నామని చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని పేర్కొన్నారు. రైతులు సహకరించడం వల్ల ఈ సీజన్‌లో కొనుగోలు కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు.

# ప్రజాకవి అందెశ్రీ కి నివాళులు అర్పించిన జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి.







(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:10::మద్దూరు తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజల బాధలే ఇతివృత్తంగా తన కలంతో సమాజాన్ని మేల్కొల్పిన కవియోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమంలో తన ఉద్యమ పాటలతో తనదైన పోరాటాన్ని సాగించిన పోరాటయోధుడు అందెశ్రీ సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు..ఎమ్మెల్యే డాక్టర్ పల్లా,,రాజేశ్వర్ రెడ్డి, సోమవారం లాలాపేట జయశంకర్ ఇండోర్ స్టేడియమునకు చేరుకొని వారి భౌతిక కాయానికి పుష్పాంజలి అర్పించి, జోహార్ అందెశ్రీ అంటూ గౌరవనివాళులు అర్పించారు. అనంతరం అందెశ్రీ కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ కి నివాళులు అర్పించిన "టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తాజా మాజీ జడ్పీటీసీ మద్దూరు గిరి కొండల్ రెడ్డి."

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:10::మద్దూరు,న్యూస్::
తెలంగాణ జాతీయ గీతం రచించిన కవి డాక్టరేట్ అందెశ్రీ సోమవారం ఉదయం గాంధీ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, సోమవారం లాలాపేట జయశంకర్ రెండో స్టేడియంనకు చేరుకుని. అందెశ్రీ పార్థివ దేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, చేర్యాల మండల అధ్యక్షులుకొమ్ము రవి, మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం, మద్దూరు మండల్ అధ్యక్షులు బియ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మాయమై పోయిండమ్మా వాక్కులమ్మ పుత్రుడు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




జాతీయోద్యమంలో వందేమాతర గీతం లాగ తెలంగాణ రాష్ట్ర సాధనలో అందెశ్రీ గేయం కేతనమై నిలిచింది. "జయ జయహే తెలంగాణ...." దొరల గడీలను దాటి జయకేతనమై నేడు రాష్ట్ర గీతంగా వెలిసింది. నిరక్షరాస్యుడి గేయం కోట్లాది గొంతుకలో ప్రతిధ్వనించింది. మట్టి మనిషి, నిరక్షరాస్యుడి కవితలు మాకేల? అని తెలంగాణ ప్రజలు ఆయన్ను త్రృణీకరించ లేదు. పశువుల కాపరి, తాపీ మేస్త్రి అయిన అందె ఎల్లయ్య గీతాలలోని ఆర్ద్రతకు చలించిపోయి కోట్లాది తెలుగు ప్రజలు ఆయన్ను అందెశ్రీ గా తమ హృదయంలో ప్రతిష్టించు కున్నారు. ఆ గడీల ఆగడాలను దాటుకొచ్చిన ఆయన కవితలకు జనం నీరాజనాలు పట్టారు. ఆయనకు అనేక అవార్డులతో పట్టం కట్టారు. నిరక్షరాస్యుడికి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసి కాకతీయ యూనివర్సిటీ సైతం తన ప్రతిష్టను పెంచుకుంది. సొమ్ములకు, ప్రలోభాలకు ఆశపడి దొరల వద్ద తన పాండిత్యాన్ని తాకట్టు పెట్టుకునే స్వభావం ఆయనలో లేదు. మండే గుండెతో గీతాలు రచించి ప్రజల్లో నిత్య చైతన్యాగ్నిని రగిల్చిన ఆధునిక వాగ్గేయకారుడు అందెశ్రీ. ధిక్కార స్వరంలో ఆశు కవితలను అలవోకగా సృష్టించి ఆయన తెలంగాణకు తలమానికంగా నిలిచారు. అందెశ్రీ గీతాలు అజరా మరణాలు. కొమ్మ చెక్కితే బొమ్మ మాత్రమే కాదు అందరూ కలిసి మొక్కుతే అమ్మ కూడా అవుతుంది. మనిషన్న వాడిలో మానవత్వం మాయమై పోతున్నది. చూడ చక్కని నా పల్లె తల్లి నేడు ఏమైపోయింది? ఇంతటి సునిశిత దృష్టితో గేయ రచన ఎవరికి సాధ్యం? ప్రజా గాయకుడిగా, వాగ్గేయకారుడిగా వెలుగొందిన ఒక్క అందెశ్రీకి తప్ప.

రాజు జీవించు
రాతి విగ్రహములందు
సుకవి జీవించు
ప్రజల నాలుకలందు ... అంటూ సాగే గుర్రం జాషువా చరణాలు అందెశ్రీ కి సరిగ్గా సరిపోతాయి.

అందెశ్రీ నేడు రాలిపోయి తారగా గగనమెక్కినా, ప్రజల నాలుకల యందు చిరస్థాయిగా నిలిచిపోతారు.

(అందెశ్రీకి అక్షర నివాళి)

నోముల శ్రీనివాస్ రెడ్డి
9849211898



# అందెశ్రీ పై కవిత

రచన : మండికారి బాలాజీప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

సిద్దిపేట రేబర్తి బిడ్డడతడు
అమ్మానాన్నలు లేని అనాధతడు
గొడ్లనుగాచి బతికినోడు
కడు బీదరికం అనుభవించినవాడు
తెలంగాణ మట్టిమనిషి అందె ఎల్లయ్య
కలం పేరే అయ్యింది తనకు అందెశ్రీ
అందెశ్రీ జ్వలించే ఓ విప్లవ%శీ
%దొరలకు ధిక్కార స్వరం
అయ్యాడు తెలంగాణ అస్తిత్వం
మారాడు సాహితీ దిగ్గజం
మట్టిలో మాణిక్యమైన మట్టి మనిషి

తన యాస భాషలో సాహితీసేద్యం చేసి
తెలగాణకు జరుగుతున్న అన్యాయాన్ని
మాటలతో పాటలతో తూటాలను పేల్చి
నిగ్గదీసి అడిగిన సాహితీ దిగ్గజం

అక్షరాలను అక్కున చేర్చుకొని
జనజాతరలో మనగీతం జయకేతనమై ఎగరాలని
పాడిన గేయం తెలంగాణ ఉద్యమానికి
ఊపిరి పోసి ముందుకురికిచ్చింది
పల్లెనీకు వందానాలమ్మో ననుగన్నా పల్లే
కొయ్యచెక్కితె బొమ్మరా కొలిచ్చిమొక్కితె అమ్మరా
పాటలు ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయి

జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం
ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం
అందెశ్రీ కలంలో నుండి జాలువారింది
తెలంగాణ రాష్ట్ర గీత మయ్యింది

లోక కవిగా జ్ఞానపీఠ పురస్కార గ్రహీతగా
ఎన్నెన్నో వరమాలలు అందుకొన్న
తెలంగాణ సాంస్కృతిక జనగొంతుక
మూగబోయింది అందరికీ దూరమై పోయింది
అమరుడైన అందెశ్రీ ఉదయ భానుడిలా
నిత్యం పాడుకునే గేయంలో ప్రకాశిస్తూనే ఉంటాడు



# వినియోగదారుల మన్ననలను పొందాలి

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్ హైదరాబాది అమృతుల్య ఛాయ్ కేఫ్ ప్రారంభం ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 10)సూర్యాపేట:వినియోగదారుల మన్నలను పొందాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్, అన్నారు. జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ శ్రీ గ్రాండ్ ఎదురుగా నిర్వహకులు ఎల్గూరి సూరి గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన హైదరాబాది అమృతుల్య ఛాయ్ కేఫ్ ను సోమవారం ఎల్గూరి వెంకన్న పద్మలతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ తరహాలో వివిధ పెద్ద నగరాలకు ధీటుగా హైదరాబాద్ సిటీ తరహాలో సూర్యాపేట పట్టణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రసిద్ధి బెల్లం చాయ్ బ్రాండ్ శ్రీ హైదరాబాది అమృతుల్య టీ, కాఫీ, స్నాక్స్, నాణ్యమైన పదార్థాలను కష్టమర్లకు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, నేరెళ్ల మధు గౌడ్, సలిగంటి శ్రీనివాస్, మద్దెల యాదగిరి, చెరుకు ప్రసాద్, కుమ్మరి కుంట్ల రాజు, నర్సింగ్ నాగరాజు, ఎల్లుట్ల ఉపేందర్, శ్రీకాంత్, శంకర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.




# వివాహ వేడుకలో పాల్గొన్న అనిల్ కుమార్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:10నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం, కేయస్ గార్డెన్స్ హాలియా మున్సిపాలిటీనాగార్జునసాగర్ నియోజకవర్గ ఐ ఎన్ టి యు సిఅధ్యక్షులు మరియు హాలియా మున్సిపాలిటీ మైనార్టీ నాయకులు షేక్ అన్వరుద్దిన్ కుమార్తె వివాహ వేడుకల్లోపాల్గొన్ని షాధీ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ మరియు హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు మజహార్ మొయినొద్దీన్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు, కోట నాగిరెడ్డి, అమీర్ అలీ ఫౌండేషన్ చైర్మన్ అమీర్ అలీ, కట్ల సైదులు ముదిరాజ్, షేక్ లతీఫ్, జానీ, హైమద్, జహీర్, షఫీ, అన్వర్ షాకీర్,సయ్యద్ వలి మన్నెం కోటి,రావుల రాము యాదవ్,శేఖర్ గౌడ్, బొమ్మిశెట్టి రామలింగయ్య, నసీర్, షకీల్ మున్సిపాలిటీ పెద్దలు మరియు యువత పాల్గొన్నారు